క్లుప్తంగా

12న వీర హనుమాన్ విజయ యాత్ర

కొడంగల్: ఈ నెల 12వ తేదీన వీర హనుమాన్ విజయ యాత్ర నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సిద్దనొంపు పడమటి ఆంజనేయ స్వామి ఆలయం నుంచి పట్టణంలోని పద్మావతి సమేత శ్రీ మహాలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి చేరుకొని పూజలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మధ్యాహ్నం 12 గంటలకు అన్నదానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

కురువ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడిగా బాలప్ప


బాలప్పను సన్మానిస్తున్న నాయకులు

బొంరాస్‌పేట: జాతీయ యాదవ కురువ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడిగా కొత్తూరుకు చెందిన బాలప్పను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో నాయకులు బాలప్పను సన్మానించి అభినందించారు. సంఘానికి మరెన్నో సేవలందించి గుర్తింపు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. అనంతరం బాలప్ప మాట్లాడుతూ ప్రజాసమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భీంరెడ్డి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు చంద్రయ్య, కేఎన్‌పీఎస్ లక్ష్మయ్య, చందు, మోహన్‌నాయక్, బాలరాజు, సోమ్లా తదితరులు పాల్గొన్నారు.

గిరిజన పల్లెలో ఆధ్యాత్మిక శోభ

జయరాం తండాలో జగదాంబ దేవి ఉత్సవాలు


జగదాంబ దేవి ఉత్సవాల్లో భక్తులు

తాండూరు రూరల్: పెద్దేముల్ మండలం జయరాం తండాలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. తండాలో జగదాంబ దేవి ఉత్సవాలను మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి పల్లకీసేవ నిర్వహించారు. అనంతరం గుడికి కలశం ఎక్కించారు. ప్రతీఇంట్లో పిండివంటలు చేసి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలు బాగా పండాలని గిరిజనులు అమ్మవారికి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో బాబు సింగ్‌చౌహన్, రామ్‌శెట్టి చౌహన్, వినోద్ చౌహన్, కమలాకర్, ప్రదీప్, నర్సింగ్‌నాయక్, పుండలిక్ భక్తులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో సవరణలు సూచించండి


సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ విజయ్‌కుమార్

కొడంగల్: ఓటరు జాబితా సవరణ ఇతర అంశాలపై తహసీల్దార్ విజయ్‌కుమార్ మంగళవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో అఖిల పక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ ఓటరు జాబితా సవరణతో పాటు కొత్తగా 18 ఏండ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటు హక్కు తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం కావాలన్నారు. ఓటరు జాబితాను పరిశీలించి ఏమైనా మార్పులు చేర్పులు ఉంటే సూచించాలన్నారు. ప్రతి పార్టీ నుంచి బూత్ లెవల్ ఏజెంట్లను నియమించుకోవాలన్నారు. ఈ సమావేశంలో అఖిల పక్ష నాయకులు రమేష్‌బాబు, మధుయాదవ్, కృష్ణ యాదవ్, ఆసీఫ్ ఖాన్, బుస్స చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

నక్ష బాటను సర్వే చేయించండి

మోమిన్‌పేట: పొలాలకు వెళ్లేందుకు నక్షబాటను సర్వే చేయించాలని రావులపల్లి గ్రామ రైతులు తహసీల్దార్ మనోహర్ చక్రవర్తికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పొలాలకు వెళ్లేందుకు చాలా ఇబ్బందిపడుతున్నామని, వర్షాకాలంలో పంట ఉత్పత్తులను తీసుకువచ్చేందుకు తాము ఎంతో శ్రమించాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, ఆర్ఐ గోవర్ధన్ పాల్గొన్నారు.

జల కుంబాలతో ఊరేగింపు

దుద్యాల్: దుద్యాల్ గేట్ సమీపంలో ఉన్న శ్రీ మహంతేశ స్వామి వారి మఠంలో మంగళవారం మజ్జన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా దుద్యాల్ గ్రామంలో జల కుంబాలతో ఊరేగింపు చేపట్టారు. ఈ కార్యక్రమానికి గ్రామస్థులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. మఠం గురువులు, దుద్యాల్ గ్రామస్థులు పాల్గొన్నారు.

యూనిఫాం తయారీకి సిద్ధం


ఎంఆర్‌సీలో క్లాత్ ఉన్న సంచులు


ఉపాధ్యాయులకు అందజేస్తున్న ఎంఈఓ

- ఎంఆర్‌సీకి చేరిన క్లాత్
- మహిళా సంఘాల సభ్యులకు తయారీ బాధ్యతలు

దౌల్తాబాద్: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు 2025–26 విద్యా సంవత్సరానికి గాను పాఠశాలల ప్రారంభం రోజు యూనిఫాం అందజేసేందుకు విద్యాశాఖ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా యూనిఫాం క్లాత్ ఇప్పటికే ఎంఆర్‌సీ కేంద్రాలకు చేరవేసింది. యూనిఫాం తయారీ బాధ్యతను స్వయం సహాయక సంఘాల సభ్యులకు అప్పగించడానికి చర్యలు చేపట్టారు. మండలంలో పాఠశాలల వారీగా అవసరమైన క్లాత్‌ను పంపిణీ చేశారు. విద్యార్థులకు సరిపోయే విధంగా యూనిఫాంలు కుట్టి ఇచ్చేందుకు పక్కా ప్రణాళిక రూపొందించారు.

3,533 మంది విద్యార్థులకు..

మండలంలో 41 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. సుమారు 3,533 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వీరికి మొదట ఒక్కో జత యూనిఫాం అందించనున్నారు. దీనికోసం మండలంలో స్వయం సహాయక సంఘాలతో యూనిఫాం తయారీకి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. గతంలో కాంట్రాక్ట్ పద్ధతిన యూనిఫాం కుట్టించే పద్ధతికి స్వస్తి పలికారు. గతేడాది డీఆర్‌డీఓ ద్వారా మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో యూనిఫాం కుట్టించి విద్యార్థులకు అందజేశారు. ఈ ఏడాది సైతం విద్యార్థులకు యూనిఫాం కుట్టించి పంపిణీకి సిద్ధం చేస్తున్నారు. మహిళా సంఘాలకు యూనిఫాం కుట్టించే బాధ్యతలను అప్పగించినందుకు పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

> పాఠశాల ప్రారంభం నాటికి అందజేస్తాం
>
> మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో 1నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు మొదట ఒక జత పాఠశాల ప్రారంభం నాటికి అందజేసేందుకు చర్యలు తీసుకుంటున్నాము. ఇప్పటికే ఎంఆర్‌సీకి క్లాత్ వచ్చింది. స్వయం సహాయక సంఘాల ద్వారా తయారు చేయిస్తాం. పాఠశాలలు ప్రారంభం నాటికి విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేసేందుకు సిద్ధం చేస్తాం.
>
> – వెంకట్‌స్వామి, ఎంఈఓ, దౌల్తాబాద్

విగ్రహావిష్కరణను విజయవంతం చేయాలి


అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

కుల్కచర్ల: పుట్టపహాడ్ గ్రామంలో నిర్వహించనున్న అంబేడ్కర్ విగ్రహావిష్కరణను విజయవంతం చేయాలని చౌడాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్చాటి అశోక్‌కుమార్, మండల దళిత సంఘం అధ్యక్షుడు పర్గి అశోక్ పేర్కొన్నారు. మంగళవారం చౌడాపూర్ మండల కేంద్రంలో విగ్రహ ఆవిష్కరణ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 12వ తేదీన నిర్వహించనున్న విగ్రహావిష్కరణ కార్యక్రమానికి జిల్లా పరిధిలోని ప్రజలందరూ పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాలమహానాడు అధ్యక్షుడు బి.వెంకటేశ్, చెన్నయ్య, భరత్‌కుమార్, నషీర్, అంజయ్య, గోపాల్, నర్సింలు, పుట్టపహాడ్ అంబేడ్కర్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు రావాలని ఆహ్వానం

ఈ నెల 12వ తేదీన నిర్వహించనున్న అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు రావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం అందజేశారు. పుట్టపహాడ్‌లో చేపట్టనున్న కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు. కుల్కచర్ల పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్యతో కలిసి అంబేడ్కర్ సంఘం మండల నాయకులు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానపత్రం అందజేశారు. మండల అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు కర్రె భరత్‌కుమార్, ప్రధాన కార్యదర్శి గుండు మళ్ల నర్సింలు, మాజీ వైస్ ఎంపీపీ రాజశేఖర్, కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, డి.రాములు, కొమ్ము శ్రీనివాస్, జె.వెంకటయ్య, బిచ్చయ్య, కృష్ణ పాల్గొన్నారు.

జుంటుపల్లి బ్రహ్మోత్సవాల హుండీ లెక్కింపు

రూ.10.75లక్షలు కానుకల రూపేణా సమకూరిన ఆదాయం

యాలాల: మండలంలోని జుంటుపల్లిలో శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలు మంగళవారంతో ముగిశాయి. నాలుగు రోజులుగా సాగిన బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేసిన ఆలయ హుండీని ఆలయ కమిటీ, దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో లెక్కించారు. ఈ సందర్భంగా హుండీలో కానుకల రూపేణ రూ.10.75లక్షలు ఆదాయం సమకూరినట్లు ఈఓ రాజేందర్‌రెడ్డి తెలిపారు. ఈ హుండీ లెక్కింపు ప్రక్రియ అనంతగిరి దేవాలయ ఈఓ నరేందర్, ఆలయ చైర్మన్ శ్యాంసుందర్‌రావు సమక్షంలో నిర్వహించినట్లు తెలిపారు.

శ్రీ లక్ష్మీ వేంకటేశ్వస్వామి దేవాలయంలో..

పరిగి: పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వస్వామి దేవాలయ వార్షికోత్సవ ఉత్సవాల ముగింపు అనంతరం ఆలయ కమిటీ, దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో మంగళవారం హుండీ లెక్కించారు. కానుకల రూపేణ రూ.1,06,315 సమకూరిందని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పార్థసారథి, కమిటీ సభ్యులు గోపాల్, సురేఖరెడ్డి, శ్రీనివాస్, బాలనరయ్య, ఎస్ బాబయ్య, దేవాదాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పూజలు


పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

నవాబుపేట: ఎమ్మెల్యే కాలె యాదయ్య మంగళవారం మెదక్ జిల్లాలోని ఏడు పాయల వద్ద వన దుర్గా భవానీ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు స్వాగతం పలికి ఎమ్మెల్యేను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా చేవెళ్ల నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు.

సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరి


నేరాలపై అవగాహన కల్పిస్తున్న సీఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ సంతోశ్‌కుమార్

సీఐ శ్రీనివాస్‌రెడ్డి

పరిగి: దొంగతనాల నివారణకు ప్రతిఒక్కరూ తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని పరిగి సీఐ శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని రంగంపల్లి గ్రామంలో పరిగి ఎస్‌హెచ్ఓ సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో నేరాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రోజురోజుకు సమాజంలో నేరాలు పెరిగిపోతున్నాయన్నారు. టార్గెట్‌లు చేసి నేరాలకు పాల్పడుతున్నారన్నారు. నేరాల నివారణకు ప్రజల సహకారం ఉండాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులు గ్రామాల్లో తిరిగితే వెంటనే పోలీసులకు సమాచారం చేరవేయాలన్నారు. సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అపరిచితులనుంచి వచ్చే ఫోన్‌కాల్స్ లింకులను ఓపెన్ చేయొద్దన్నారు. ఓటీపీలు, పిన్ నంబర్లు చెప్పొదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సంతోష్‌కుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని అవమానిస్తే ఊరుకోం

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగప్ప


అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

తాండూరు రూరల్: స్వాతంత్ర్య సమరయోధులను, రాజ్యాంగాన్ని కేంద్ర బీజేపీ సర్కార్ అవమానిస్తే చూస్తూ ఊరుకోబోమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జెన్నె నాగప్ప హెచ్చరించారు. మంగళవారం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని చెన్‌గేస్‌పూర్, ఎల్మకన్నె, చెంగోల్, పర్వాతపూర్, చింతమణిపట్నంలో గడపగడపకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత రాజ్యాంగాన్ని బీజేపీ ప్రభుత్వం అవమానిస్తుందన్నారు. పార్లమెంట్‌లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అంబేడ్కర్‌కు వ్యతిరేకంగా మాట్లాడడం దీనికి నిదర్శమన్నారు. మహనీయుల ఆశయ సాధనకోసం రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆధ్వర్యంలో జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ నిర్వహిస్తున్నామన్నారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ గ్రామాన ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రవిగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్‌రెడ్డి, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు అనిల్, నాయకులు వడ్డె శ్రీను, రాము, రాంచంద్రారెడ్డి, పండరి, ఉదయ్ భాస్కర్‌రెడ్డి, జగదీశ్, చరణ్, నర్సిరెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి


పనులు ప్రారంభిస్తున్న ఎంపీడీఓ రాములు

బంట్వారం: ఉపాధి హామీ పథకం పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని బంట్వారం సొసైటీ డైరెక్టర్ రాధాకృష్ణగౌడ్ పేర్కొన్నారు. మంగళవారం రొంపల్లిలో ఆయన గ్రామస్తులతో కలిసి పనులను ప్రారంభించి మాట్లాడారు. జాబ్ కార్డు కలిగిన ప్రతిఒక్కరూ ఉపాధి పనులకు వెళ్లాలన్నారు. కాంగ్రెస్ నాయకులు సంగమేశ్వర్, శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ శంకరయ్య పాల్గొన్నారు.

బస్వాపూర్: ఉపాధి హామీ పనులను ఎంపీడీఓ రాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 సంవత్సర ప్రారంభానికి సంబంధించి కొత్త పనులను చేపట్టాలన్నారు. ఎంపీఓ నాగరాజు, పంచా యతీ కార్యదర్శి యశ్వంత్, ఏపీఎం సీ డైరెక్టర్ శాకం నర్సింలు, మోహన్‌రెడ్డి, రాములు, కృష్ణయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకట్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం


తాండూరు రూరల్: కోత్లాపూర్‌లో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

యాలాల: పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మండల అధ్యక్షుడు మేడికొండ నర్సిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని అన్నసాగర్ గ్రామంలో సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సన్నబియ్యం పంపిణీ సందర్భంగా పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణరెడ్డి, శ్రీనాథ్, సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, రఘురాంరెడ్డి పాల్గొన్నారు.

బొంరాస్‌పేట: ఆకలిచావులను సైతం భరించిన తెలంగాణ పేదలకు రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీతో కడుపునింపతున్నారని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శేరి రాజేశ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని కొత్తూరులో సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు నర్సింలుగౌడ్, వెంకట్రాములుగౌడ్, జయకృష్ణ, మల్లేశం, రాంచంద్రారెడ్డి, భీంరావు, బాలప్ప పాల్గొన్నారు.


బొంరాస్‌పేట: ఏర్పుమళ్లలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న శేరిరాజేశ్‌రెడ్డి, నాయకులు

తాండూరు రూరల్: పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కోత్లాపూర్ రేణుక దేవాలయ చైర్మన్ నవీన్‌రెడ్డి, మాజీ సర్పంచు బుడ్డెల్లి సాయిలు పేర్కొన్నారు. మంగళవారం తాండూరు మండలం కోత్లాపూర్ గ్రామంలోని రేషన్‌దుకాణంలో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి కృషితో కోత్లాపూర్ గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్‌రెడ్డి, రాజు, శంషోద్దీన్, మల్లప్ప, రాము, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక తరగతులు ప్రారంభించాలి

యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు వెంకటప్ప, సింహాచలం



మాట్లాడుతున్న వెంకటప్ప

అనంతగిరి: రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యారంగాన్ని బలోపేతం చేయడం కోసం బడ్జెట్‌లో 15శాతం నిధులు కేటాయించి, ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలని టీఎస్ యూటీఎఫ్ కార్యదర్శులు వెంకటప్ప, సింహాచలం పేర్కొన్నారు. మంగళవారం వికారాబాద్‌లోని టీఎస్ యూటీఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడారు. పాఠశాల పర్యవేక్షణ వ్యవస్థలను పటిష్టం చేయాలన్నారు. వేసవి సెలవుల్లో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నా ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. బకాయి పడ్డ వాయిదాల డీఏను వెంటనే విడుదల చేయాలన్నారు. పీఆర్‌సీ నివేదిక తెప్పించుకుని సంఘాలతో చర్చించి అమలు చేయాలన్నారు. ఉద్యోగులు, జర్నలిస్టుల ఆరోగ్య సంరక్షణ పథకం సక్రమంగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సీపీఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెంకటరత్నం, ప్రధాన కార్యదర్శి రాములు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

డీలర్‌పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు


తహసీల్దార్ అంజయకు ఫిర్యాదు చేస్తున్న అచ్యుతాపూర్ గ్రామస్తులు

యాలాల: ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న అచ్యుతాపూర్ రేషన్ డీలర్‌పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మాజీ సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి స్థానికులతో కలిసి మంగళవారం తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అచ్యుతాపూర్ రేషన్‌దుకాణం కౌసల్య పేరుపై ఉండగా, ఆమె భర్త బాబు పెత్తనం చేస్తున్నాడని తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. రేషన్ షాపుల ద్వారా పేదలకు సన్నబియ్యం పంపిణీని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డిచే ప్రారంభించాల్సి ఉండగా ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులతో సన్నబియ్యం పంపిణీని డీలరు చేపట్టారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక నాయకులతో పాటు సన్నబియ్యం పంపిణీకి సంబంధించి సీఎం రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రుల, అధికారుల ఫొటోలు లేకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఈ విషయంలో అధికారులు స్పందించి సంబంధిత డీలర్‌పై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

పగిడియాలలో ఆర్ఐకి ఫిర్యాదు

సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంపై స్థానిక కాంగ్రెస్ యువజన విభాగం నాయకులు, సీనియర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సంబంధిత డీలరుపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మండల గిర్దావర్ శివచరణ్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం యువజన కాంగ్రెస్ నాయకుడు రఘురాంరెడ్డి మాట్లాడుతూ..గ్రామంలో నిర్వహించిన సన్నబియ్యం కార్యక్రమం బీఆర్ఎస్, బీజేపీ నాయకులతో డీలరు చేపట్టడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్ఐకి ఫిర్యాదు చేసిన వారిలో కాంగ్రెస్ నాయకులు కాశప్ప, సంపత్, జాఫర్, మల్లయ్య, ఎల్లప్ప, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే పల్లెలు అభివృద్ధి

కుల్కచర్ల: కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పల్లెలు అభివృద్ధి చెందుతున్నాయని సాల్వీడు మాజీ సర్పంచ్ బాలయ్య, మాజీ ఎంపీటీసీ నర్సింలు పేర్కొన్నారు. మంగళవారం కుల్కచర్ల మండలం సాలీవ్డు గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు రూ. 6లక్షలతో సీసీరోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంత అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రాములు, లాలు, లేగల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన

దౌల్తాబాద్: మండల కేంద్రం నుంచి లింగయ్యబావి మీదుగా కొడీడ్ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికిగాను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్రావు, కాంగ్రెస్ నాయకులతో కలిసి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రతీ గ్రామానికి బీటీ రోడ్డు ఉండాలనే లక్ష్యంతో సీఎం రేవంత్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి కృషి చేస్తున్నారన్నారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే నాలుగు కిలోమీటర్లు దూర భారం తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ డైరెక్టర్లు సేవ్యానాయక్, నర్సిములు, నాయకులు వీరన్న, దస్తప్ప, కృష్ణ, రాజశేఖర్‌రెడ్డి, సేవ్యానాయక్, మల్లేశ్, గోవిందు రెడ్డి, తిరుపతిరెడ్డి, జగన్‌గౌడ్, రాజు పాల్గొన్నారు.

తండాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

దుద్యాల్: తండాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని కొడంగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకారం వేణుగోపాల్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మేరుగు వెంకటయ్య పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని చెట్టుపల్లి తండాలో రూ. 5 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో మండలం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రమేశ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.


దౌల్తాబాద్: బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న నాయకులు


దుద్యాల్: సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న నాయకులు


కుల్కచర్ల: సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న నాయకులు